చిన్నారిలోకం

ఉడుత కుంచెకథ

ఇది చాలారోజుల క్రితంనాటి కథ. అనగనగా ఓ రాజ్యం ఉండేది. ఆ రాజ్యంలో ఓ చిత్రకారుడు ఉండేవాడు. ఆ చిత్రకారుని పేరు లవంగి. ఇతడు ఉత్తమ శ్రేణికి చెందిన కళాకారుడు. మహోన్నతమైన చిత్రాలను రచించడంలో ఇతనిది అందెవేసిన చెయ్యి. ఎవరైనా ఓ మనిషిని తీసుకొచ్చి అతనికోసారి చూపి, అతని చిత్రపటాన్ని తయారు చెయ్యమంటే గంటలమీద చేసేసేవాడు. అచ్చంగా అది మనిషిలాగానే ఉండేది. ఏమీ తేడా కనిపించేది కాదు.

కాని లవంగి చాల పేదవాడు. ఏ రోజు తిండి ఆ రోజు అ రోజు చూసుకోవలసిందే. అతనికి భూమ్యాలు గియ్యడం తప్పితే మరేమీ పని చేతకాదు. అంచేత అతను తరుచుగా పస్తులుండవలసి వొచ్చేది. కాని ఎవ్వాళ్లని అలా ఉండనలడు? అందుకని తనుచేసిన బొమ్మలను బజారుకు తీసుకెళ్ళి అమ్ముతుండేవాడు. అవి కొనేవాళ్లుకూడ అటే ఉండేవారు కాదు. ఎప్పుడన్నా అడపా దడపా ధనవంతులొచ్చి కొనుక్కొంటుండేవారు.

ఇలా ఉండగా ఓ రోజున ఆ రాజ్యం ఏలే రాజుగారు పట్టాభిషేక వార్షికోత్సవం జరుపుకుంటూ ఏనుగు మీద అంబారీ ఎక్కి ఆ పట్టణమంతా ఊరేగారు.

లవంగి రాజుగారిని చూడ్డం అదే ప్రథమం. మరుసటిరోజు రాజుగారి నిలువెత్తు చిత్రపటం తయారుచేశాడు లవంగి. రాజుగారికి చూపిద్దామని కోటవైపు బయలుదేరాడు. కాని కాపలా మనుషులు అతన్ని కోటలోనికి పోనిస్తేగా! మరి రాజుగారి దర్శనం పెట్లా అవుతుంది?

దయచేసి నన్ను లోనికి పోనివ్వండి "రాజుగారికి చిత్రపటమిడుపించి వస్తాను. అని ప్రాధేయపడ్డాడు.

కాని రక్షకభటులు లతన్ని లోనికి పోనివ్వలేదు, సరికదా హేళనచేశారు

ఈ తిక్కమానివాడు రాజుగారి చిత్రపటం తయారుచేశాడట! హుహుహుహుహు... అని నవ్వసాగారు.

లవంగికి చాలా చిన్నతనమయింది. మరి ఏంచేస్తాడు? మళ్ళీ ప్రార్థించడం లోనికి వెళ్ళి నియ్యమని. ఈసారి లవంగిని కిందికి తోసేశారు భటులు.

లవంగికి పట్టరానంత కోపం వొచ్చింది.

తొడ మీంచి రాజుగారు ఇదంతా చూస్తూనే ఉన్నారు. తన మనుషుల్ని పంపించి లవంగిని రప్పించారు.

'ఎందుకొచ్చావ్?' అడిగారు రాజుగారు

'అయ్యా! తమరి చిత్రపటం తయారు చేశాను. తమకు చూపిద్దామని వొచ్చాను' అన్నాడు లవంగి.

'ఏది? ఇలా చూపించు' అన్నారు రాజుగారు.

ఆ చిత్రపటం చూసి రాజుగారు అరే, ఇది అచ్చు నాలాగే, ఉంటే! శభాష్! బలేబాగా తయారు చేశావ్! అని మెచ్చుకున్నారు.

తన కష్టాలు గట్టెక్కాయనుకున్నాడు లవంగి.

రాజుగారు మంచి బహుమానం ఒకటి యిస్తూ అన్నారు. 'ఇదిగో, చూడు! నీకు రెండు వారాలు గడువిస్తున్నాను. నాకు మంచి మంచి చిత్రపటాలు ఓ పాతిక తయారు చేసి పట్టుకురా! గడువు దాటిపోనూడదు సుమా' అన్నారు లవంగి కలేవని బహుమానం పుచ్చుకుని ఇంటికొచ్చాడు. రాజుగారి మెచ్చుకోలు పొందగలిగినందుకు ఓవైపు సంతోషం కలిగినా, రాజుగారిచ్చిన గడువులో బొమ్మలు పూర్తి కాకపోతే ప్రాణానికే ముప్పు కలుగుతుందోనని భయం భయంగా పట్టుకు పీడిస్తోంది లవంగిని.

తన సాధన సామగ్రిని తాపట్టు మార్చుకుని, తన శక్తినంతా కూడగట్టుకుని రేయింబవళ్ళు నిద్రాహారాలు కూడా మాని దీక్షగా పని చేస్తున్నాడు లవంగి. ఓడజను చిత్రాలు చాకా తయారు చేశాడు. అందులో తన కళాచాతుర్యాన్నంతా పొదిగి అద్భుత కళాఖండాలుగా తయారించాడు. కాని అంతలోకే అతని కుంచె విరిగిపోయింది. దానితో అతని నడుం విరిగినట్టుగా అయింది.

పట్టుమంతా కాలించాడు కుంచె కోసం. కాని సరియైనకుంచె ఎక్కడా దొరకలేదు. పనికొచ్చే కుంచెలేకపోవడం వల్ల అతనికి పస్తులు తప్పలేదు. ఆకలిచోట్ల గిరిగాడు. చివరికి నిస్సొత్తి ఊరుకున్నాడు.

రాజుగారిచ్చిన గడువు మరో రెండు రోజుల్లో పూర్తికావొస్తుంది. లవంగి కేమి చెయ్యడానికి పాలుపోలేదు. రాజుగారి దండన ఎట్లాగూ తప్పదని నిర్ణయించుకుని విచారంగా ఓమూల కూర్చున్నాడు. ఒంటరిగా కూర్చుని దిగులుపడు తున్నాడు.

లవంగికి ఆప్తమిత్రులెవరూ లేరు. కాని ఓ ఉడత మాత్రం అప్పుడప్పుడొచ్చి అతన్ని పలకరించి పోతుండేది. అతని కనేక విషయాలు చెబుతుండేది. ఒకరి కష్టసుఖాలు మరొకరు చెప్పుకుంటుండేవారు. ఇలా వారిద్దరికీ మంచి స్నేహమయింది. ఒకర్ని విడిచి మరొకరు ఉండలేక పోయేవారు.

లవంగి విచారంగాఉండటం చూసి ఉడతకు కూడా దుఃఖం కలిగింది. కారణం అడిగి తెలుసుకుంది. ఉడత నోట మాట రాలేదు. చాలసేపు అలాగే స్థాణువై నిలుచుండి పోయింది.

'మిత్రమా! రాజుగారి దండనం తప్పే ఉపాయం ఒకటి చెబుతాను మరి సహాయం చేస్తావా?' అంది ఉడత.

'ఆఁ...తప్పకుండా చేస్తాను' అన్నాడు లవంగి.

'మాటతప్పవుకదా!' అంది ఉడత.

'ఈమాత్రానికేనా!' అన్నాడు లవంగి.

'అయితే నా తోకతో చిత్రాలు తయారు చెయ్యి!' అంది.

'ఆఁ..... నీ తోకతోనా?' అన్నాడు లవంగి.

'అవును. నాతోకతోనే. నా తోకతో తయారుచేసే చిత్రాలు ఎంత అద్భుతంగా ఉంటాయో నీకు తెలియదు కాబట్టి. ఆపదలోఉన్న ఆప్త మిత్రున్ని ఆదుకోవడం మిత్రధర్మం' అంది ఉడత.

'అట్లా అయితే మరి నీ తోక కత్తరించేయాల్సి ఉంటుందనే విషయం గుర్తుంచుకునే మాట్లాడుతున్నావా?' అన్నాడు లవంగి.

'ఆఁ తెలుసు!' అంటూ తోక అతని కందించింది ఉడత.

లవంగి ఆ రెండురోజులూ కష్టించి ఉడత తోకతో బొమ్మలన్నీ పూర్తి చేశాడు. రాజుగారు చాల సంతోషించారు ఆనాటినుంచీ ఉడత కుంచెలు వాడుకోగా కొచ్చాయి. ఇప్పటికీ ఉడత కుంచెలకున్న విలువ మరిదేనికీ లేదు. — అనుర సుందర్

పావురం రైతు నిచూసింది. మిగతా పక్షులతో అంది – 'అటు చూడండి...! ఆ రైతు ఏంచేస్తున్నాడో...!' అని.

'ఏంచేస్తున్నాడూ?... పొలంలో గోరు విత్తనాలు చల్లుతున్నాడు!' అన్నాయి మిగిలిన పిట్టలు.

'అవి మనకు శత్రువులు! గోరు నారతోనే వలలు తయారుచేస్తారు. అందుకనిగోరు విత్తులల్లా మనం ఏరి అవతల పారేద్దాం...! లేకుంటే ప్రమాదం!!' అన్నది పావురం.

'దీనికేమో పిచ్చిపట్టినట్టుంది...! ఎక్కడి విత్తులూ... ఎక్కడివలలు?... అవన్నీ అయ్యేవరకూ మనం ఉంటామా?...' ఊన్నా ఆ పనికు తప్పించుకోలేమా?.....అన్నాయి కొన్ని పిట్టలు.

'దాని మాటలకేం...!' అని పావురం మాటని పెడచెవిని పెట్టాయి.

'చేతులు కాలేకా ఆకులు పట్టుకుంటే లాభం లేదు! ముందే జాగ్రత్త పడండి!!' అని హెచ్చరించింది పావురం. కాని, పావురం చెప్పిన పక్షం తక్కువ! అందువల్ల ఏం లాభం లేకపోయింది.

కొన్నిరోజులు గడిచినయ్ – పైరు పెరిగి, పెద్దదయింది. రైతు గోరుకోసి గోరుజార తీశాడు. ఆనారతో తాళ్ళు పేనాడు.

ఆ రైతు దగ్గర బోయ ఒకడు తాళ్ళుకొని, తాళ్లతో పెద్ద వలవేసి వలని పన్నేడు!

పావురం, పావురం పెప్పున్న మిగతా పిట్టలూ తప్పించి మిగిలినవన్నీ ఆ వలలో చిక్కుకున్నాయ్!

అప్పుడు పావురం అంది – 'చూశారా ... నా మాట పెడచెవిని పెట్టి, శత్రువుని వదిలేశారు! అందుకే వలలో చిక్కుకున్నారు. శత్రువుని విస్తరంలోనే నాశనం చెయ్యాలి! అలాకాకపోతే, అదే మనల్ని నాశనం చేస్తుంది!' అని.

పిట్టలన్నీ నిజం తెలుసుకుని విచారించి, కన్నీళ్ళు కార్చేయి. పావురం, మిగతాపక్షులు పక్షులకు చెప్పి అక్కణ్ణుంచి మరో చోటుకు వెళ్ళిపోయాయి!

—సుబ్బారావుశాస్త్రి.

పంతులుగారి పాప

రాచాబట్టుల వీరయ్య

అవునూ చిన్నబుస్తీ;
ఆ బుస్తీకాక మాస్టార్
బడిలీయై వచ్చాకొక
పల్లెటూరి బడినుంచి.
గణపతిరావను మిత్రుడు
కల డా గ్రామము నందున,
మాస్టార్ వచ్చిన వెంటనే
మాటలాడి వెళ్లాడు.
గణపతిరావును ఊళ్లో
తెలియని వారెవరుండరు;
ప్రజల కష్ట సుఖములలో
పాల్గొనుటే అతనివృత్తి.
పంతులుగారికి ఒక్క
పాపగలదు – ఏడ్సు అయిదు;
చురుకైనది, తెలివిగలది;
గట్టిదైన గుండెగలది.
బాలలతో ఆటలకై,
పాపయిల్లు విడిచెనాడు;
ఆటలాడి యాడి, యింటి
బాట విడిచి వెడలుచుండె.
ఇంటిదారి విడచుటచే
కంట బడదాయె యిల్లు;
వీధి వీధి తిరిగి తిరిగి
వేసారెను కడకు పాప.
ఒక్కచోట కూరుచుండి
ఊహలేమొ చేయుచుండె
ఏమి ఊహ తోచిందో!
ఎంతో వికసించెమోము.
అక్కడున్న వానినొకని
అడిగిందా పాపయిటుల
"గణపతిరావ్ గారింటికి
దారిని చూపండినాకు"
అతడెవరో దయనీయుడు,
అడిగిందే కడవుగాను
పాపను గొనిపోయెను, గణ
పతిరావ్ గారింటికడకు.
గణపతిరావ్ విషయమంత
తెలిసికొన్న వాడై, అనె
"మా యింటికి దారినీవు
పాపా! అడిగితివి ఏల?"
అంటేట ఆ పాప యిటుల
అనెను "మేము ఈ వూరికి
వచ్చిందే మొన్నకదా
నాన్న నెవరు ఎరుగుదురిట?
ఈ ఊరిలో మిత్రుండను
ఎరుగుదురని మీ యింటికి
దారి చూపుమని అడిగితి".
గణపతిరావంత్, పాప
తెలివి తేటలకు ఎంతో
అబ్బురపడి మెచ్చుకొనె
వెంటనుండి ఇంటికంపె.

తొలి – మలి

అవ్వ ఒడిలో
ఉయ్యాల ఊగుతూ
వుంగా, వుంగాయంటు
అంగలార్చి పిలచిన
పిలుపు, నా తొలి పలుకు!
అన్నయ్య నన్నెత్తుకొని
"నాన్న" యని నేర్ప
అన్నదె నా మలి పలుకు!
గోడపైనుండి
వెలుగు వెదజల్లె
"జీజి" నా తొలి నేస్తం!
నింగి నుండి తొంగిచూస్తూ
నాతోటి నడచి వచ్చె
"జాబిలి" నా మలి నేస్తం!
నవ మాసములు మోసి
నా ముద్దు పలుకులకు
మురిసేటి అమ్మ
నా తొలి దైవం!
నా శోకము సాకుగాగొని
నన్ను సాకిన అవ్వ
నా మలి దైవం!
"జీజీ" వెలుగులో
అన్నయ్య చదువు చుండగా
పోరాడి పోయి
పొత్తములు చించినదె
నా తొలి చిలిపి పని!
అవ్వ తిప్పే కవ్వము
కడ్డు నిల్చి నవనీతం
దేవుకొన్నది
నా మలి చిలిపి పని!
కథలు చెబుతూ
తాతయ్య నేర్పిన
ఓనమాలు నా
తొలి చదువు!
పంతులయ్య పాఠాలు
నా మలి చదువు!

-'దివి లీల'

యంత్రాలూ-నాగరికతా

ఈ యుగాన్ని మనం యంత్ర యుగం అంటున్నాం. నిజానికి యంత్రాలన్నీ ఒక్కసారిగా మాయమైతే ఈనాటి నాగరికత అంతా ఒక్కసారి తుప్పలూలి పోతుంది. యంత్రాలు పల్లెటూళ్ళకు చాలా దూరంగానే వున్నప్పటికీ యంత్ర నాగరికత అక్కడికికూడా వ్యాపిస్తున్నది. మాటవరసకు మీ ఊరికి సమీపంలో ఎక్కడా రైలుగాని, బస్సుగాని లేదే అనుకుందాం. అయినప్పటికీ ఈ పత్రిక మీకు చేరుతుంది. ఇది యంత్రంమీద అచ్చయిన పత్రిక. దీన్ని రైలు మోసుకొచ్చింది. అలాగే మీ ఊళ్ళో అనేకమంది మిల్లుబట్టలు కట్టవచ్చు; అవి యంత్రాలమీద నేసినవి. మీ ఊళ్లో అనేక ఇళ్లలో వుండే సామానులు యంత్ర సహాయంతో తయారు చేసినవై ఉంటాయి.

మన కీవాడున్నది యంత్ర నాగరికత అనటానికి ఎంతో రజువు అవసరంలేదు. ఒక్క బట్టల మిల్లులు లేకుండాచేస్తే మనదేశంలో అందరూ కట్టుకోటందుకు అవసరమైన బట్ట ఉత్పత్తికాదు!

యంత్రంద్వారా మన నాగరికతలో ఏ యే విధమైన మార్పులు కలిగాయో ఆలోచించాం.

యంత్రాల ఉత్పత్తి సరుకులను చవుకగా, పుష్కలంగా తయారు చేశాయి చేతితో తయారు చేసిన సరుకులకంటె యంత్రంతో తయారు చేసిన సరుకులు మూడటానికి అందంగానూ, ఉపయుక్తంగానూవుంటాయి. యంత్రానికి ఆవిరిశక్తి, విద్యుచ్ఛక్తి మొదలైనవి జత చేసేటప్పటికి ఒక్కొక్క యంత్రం అనేక వేలమంది మనుష్యులు చేసేపనిని అవలీలగా చెయ్యగలుగుతున్నది. బ్రిటన్, అమెరికాల మధ్య తిరిగే ఓడలను యంత్ర సహాయంతోగాక మనిషి బలంతో నడపాలంటే న్యూయార్కు నగరంలో ఉండే మనవాళ్లందరూ చెయ్యి చేసుకోవాలట! అమెరికా దేశంలో విద్యుచ్ఛక్తితో చేసేపనిని మనిషిబలంతో చేయాలంటే ప్రపంచ జనాభా అంతా కావాలట! ఈ రెండు ఉదాహరణలనుబట్టి మనం యంత్రాలు మనకెంత పనిచేసి పెడుతున్నదీ సులువుగా ఊహించవచ్చు

కాని నిజానికి ఇటువంటి లెక్కల వల్ల పూర్తి నిజం బయటపడదు. ఎందుచేతనంటే, మద్రాసు నుంచి కలకత్తాకు ప్రయాణంచేసే మెయిలు బండికి ఎన్ని రెండెడ్లబళ్ళు సమానమో ఎవరూ చెప్పలేరు. రైలు సాధించే వేగాన్ని ఎన్ని ఎడ్లూ సాధించలేవు.

యంత్రాలు మానవుడి శక్తినీ, వేగాన్ని పెంచాయి. ఈ రెండు అంశాలూ యీనాటి నాగరికతకు పెన్నెముక వంటివి. కాని ఈ యంత్రాలు మానవ జీవితంలో ఒకపెద్ద విప్లవాన్ని లేచిపెట్టాయి. వీటి కెంత సరుకులు ఏర్పడ్డాయి. వాటి పరిష్కారంతోబాటు సమాజ స్వరూపం మారింది. ఇటువంటి మార్పులు సుఖంగా, సరళంగా ఎన్నటికీ జరగవు.

యంత్రాలు మొట్టమొదటగావృత్తి విద్యలవాళ్ల పొట్టమీద కొట్టాయి. ఒక్కొక్క యంత్రమూ అనేక డజన్ల, వందల, వేల మందిని పనినుంచి తొలగించింది. వారి జీవితాలలో సంక్షోభం కలిగించింది. వారిని బస్తీలలోకి తరిమింది. వారి భార్యలను, బిడ్డలనూ అనాథులను చేసింది. వారిని కొత్త సమాజం—పారిశ్రామిక సమాజం—కాలూకు రొచ్చుగుంటలోనికి తోసేసి, వారికి జీవితపు విలువలు ఇవ్వలేదు. వారు యంత్రాలవల్లనే ఈమార్పు వస్తున్నదని ఊహించగలిగారు. "రైళ్ళువచ్చి అంతా మాల మూడయింది" అని వారు విసుక్కున్నారు. కాని మనం ఈనాడు యంత్రాలను నిరసించం. కారణమేమంటే, ఈ యంత్రాలు ప్రజలపరమైనప్పుడు వీటివల్ల మానవుడి మానసిక విశాసానికీ, జీవిత సౌకర్యానికీ ఎంతమంచిదో మనం ఎరుగుదుం.

యంత్రాలు మన జీవితాలను అన్ని విధాలా పెంచాయి. మన పూర్వీకులు గుర్రాల వేగాన్నిమించి ఎరగరు. ఆ గుర్రాలైనా ఎంతమంది కుండేవి? ఈనాడు రైలువేగంతో కదలగలడం. కొద్దిమంది విమానవేగంతో కదలగలుగుతున్నారు. ఈనాటి మన పరిచయాలు కొద్దిమైళ్ళ ఆవరణకు పరిమితం కావటానికి బదులు ఇతరదేశాలకుకూడా వ్యాపిస్తున్నాయి. విశ్వసాహిత్యమూ, ప్రపంచపు మారుమూల దృశ్యాలూ, మనదగ్గిరికి వస్తున్నాయి. ఒకప్పుడు బహుకొద్దిమందికి మాత్రమే అందుబాటులోవుండిన శాస్త్రవిజ్ఞానం సులభతరం యీనాడు చదవనేర్చిన వారందరికీ అందుబాటులోకి వస్తున్నది. రోజూ మనం పత్రికలలో వివిధదేశాల రాజా వార్తలను చదువుతున్నాం.

శ్రీ కొడవటిగంటి కుటుంబరావు

లేకుండా చేయ యత్నించింది. వారు కొత్తసమాజాన్నీ, కొత్తరకం వర్గ పోరాటాన్నీ, అర్థంచేసుకోవటానికీ ఆ పోరాటంలో తమ పాత్రను అవగాహన చేసుకోవటానికీ కొంతకాలం పట్టింది. తప్పు యంత్రాలదికాదనీ, యంత్రాలను సొంతంచేసుకున్నవారిదనీ, కార్మికులు కాలక్రమాన గ్రహించగలిగారు. క్రామికులకు కలిగిన జ్ఞానం మధ్యతరగతికి కలగటానికి ఇంకా ఎక్కువ కాలం పట్టింది. ఎందుచేతనంటే యంత్రం తెచ్చిపెట్టిన సాంఘికవిప్లవం క్రమంగా మధ్యతరగతికి కూడా పాకసాగింది.

ఈ మధ్యతరగతి యంత్రాలను సొంతంచేసుకున్న ధనికవర్గమూకాదు, యంత్రనాగరికత దెబ్బతిన్న శ్రామిక వర్గమూకాదు—మధ్యవర్గం. యంత్ర నాగరికతద్వారా హెచ్చిన సరుకుల ఉత్పత్తీ, రవాణా, ప్రయాణ వేగాలూ ఈ వర్గానికి చాలా లాభించాయి — కాని యంత్రాలు సొంతదార్లకు లాభించినంతగా లాభించలేవు.

యంత్రనాగరికత మధ్యతరగతికి చేకూర్చిన మేలూ, కీడుకూడా చాపకింద నీరులాగా కనబడని పరిణామం తీసుకొచ్చాయి. యంత్రనాగరికత వార్తలనూ, సాహిత్యాన్నీ విరివిగా ప్రచారం చేసింది పత్రికలూ, పుస్తకాలూ, రేడియోలూ, సినిమాలూ మొదలైన విజ్ఞానాన్ని పెంచటానికీ, వికాసాన్ని కలిగించటానికీ తోడ్పడ్డాయి. కారులూ, బస్సులూ, రైళ్లూ, విమానాలూ మొదలైనవి దూరాన్ని తగ్గించాయి.

యంత్రనాగరికత ముందుకు సాగుతున్నకొద్దీ ఆర్థికంగా వెనక్కుపోతున్న మధ్యతరగతి, పూర్వమెన్నడూ ఎరగని కదలికకు గురిఅయింది. ఒకప్పుడు ఇంటిపట్టున కూచుండి ఆకేదూరం పోకుండానే అనుభవించిన సుఖాలకోసం మధ్యతరగతి వందలూ, వేలూ మైళ్ళు ప్రయాణం చెయ్యటానికి సిద్ధమయింది. దూరదేశాలలోమాత్రమే దొంకే ఉద్యోగాలకు అర్హతలు సంపాదించటానికి మధ్యతరగతి సంసిద్ధమయింది. ఇందుకు వేగవంతమైన రవాణాసౌకర్యాలు తోడ్పడ్డాయి.

యంత్రనాగరికత సాంఘిక వ్యవస్థలో మరొక గొప్పమార్పు తెచ్చిపెట్టింది. అది ఆర్యసమాజంలో కుటుంబాలేవు. నాగరికత ముందికొస్తే మూడుకుటుంబాలు ఏర్పడ్డాయి. తరువాతి ఈ మూడుకుటుంబాలకూ సేవచేయటానికి కాలాలగోకులం ఏర్పడింది. ఈ మార్పుకే కంగారుతిన్న ఆర్యులు "వర్ణో నాస్తితు పంచమః" అని శాసించారు. కాని ఈ శాసనం ధిక్కరించబడింది. పంచములు సంఘంలో ప్రవేశించారు. "చాతుర్వర్ణ్యం మయాసృష్టం గుణకర్మ విభాగశః" అని భగవద్గీతలో చెప్పారు. కాని యంత్రయుగం రాకముందే కర్మవిభాగం పెరిగి కులాలు వర్ణాలుగా దేవలసిపోట వందలాది కులాలు ఏర్పడ్డాయి. యంత్రయుగం వచ్చేసరికి కర్మవిభజన అంతులేకుండా పెరిగిపోయింది. వృత్తివిద్యలు పోవటంతో నిజమైన "వర్ణసాంకర్యం" జరిగింది. దాదాపు అన్నివృత్తులకూ అన్నికులాలవారూ ఎగబడే పరిస్థితి ఏర్పడింది. ఈ మార్పు మనదేశంలో ఇంతా సమగ్రం కాకపోటానికి కారణం యంత్ర నాగరికత పూర్తిగా అమలులోకి రాకపోవటమేతప్ప [illegible] ఈ మార్పు సనాతన వాదులకు ఇష్టంలేదు. వారు యంత్రాలవల్లనే ఈమార్పు వస్తున్నదని ఊహించగలిగారు. "రైళ్ళువచ్చి అంతా మాల మూడయింది" అని వారు విసుక్కున్నారు. కాని మనం ఈనాడు యంత్రాలను నిరసించం. కారణమేమంటే, ఈ యంత్రాలు ప్రజలపరమైనప్పుడు వీటివల్ల మానవుడి మానసిక విశాసానికీ, జీవిత సౌకర్యానికీ ఎంతమంచిదో మనం ఎరుగుదుం.

యంత్రాలు మన జీవితాలను అన్ని విధాలా పెంచాయి. మన పూర్వీకులు గుర్రాల వేగాన్నిమించి ఎరగరు. ఆ గుర్రాలైనా ఎంతమంది కుండేవి? ఈనాడు రైలువేగంతో కదలగలడం. కొద్దిమంది విమానవేగంతో కదలగలుగుతున్నారు. ఈనాటి మన పరిచయాలు కొద్దిమైళ్ళ ఆవరణకు పరిమితం కావటానికి బదులు ఇతరదేశాలకుకూడా వ్యాపిస్తున్నాయి. విశ్వసాహిత్యమూ, ప్రపంచపు మారుమూల దృశ్యాలూ, మనదగ్గిరికి వస్తున్నాయి. ఒకప్పుడు బహుకొద్దిమందికి మాత్రమే అందుబాటులోవుండిన శాస్త్రవిజ్ఞానం సులభతరం యీనాడు చదవనేర్చిన వారందరికీ అందుబాటులోకి వస్తున్నది. రోజూ మనం పత్రికలలో వివిధదేశాల రాజా వార్తలను చదువుతున్నాం.

ఇదంతా యంత్రనాగరికత. ఇందులో కులాలకూ, ఇతర సనాతన సాంఘిక భావాలకూ, మూఢవిశ్వాసాలకూ తావులేక పోవటం మనని బాధించదు.

చరిత్రను సంచితం మనం యంత్రం దృష్ట్యా అర్థంచేసుకోగలుగుతున్నాం. యంత్ర నాగరికతలోనే రెండు భయంకరమైన ప్రపంచ యుద్ధాలు జరిగాయి. యంత్రాలను సొంతచేసుకున్నవాళ్ళు సామ్రాజ్యవాదాన్ని అవలంబించి, కలుసు విధానాలు అవలంబించి, ప్రజాస్వామిక సూత్రాలను విస్మరించి, ఫాసిస్టు రాక్షసశక్తులకు దోహదంచేసి మానవ మారణానికి పూనుకున్నారు. ఈ పూనిక అణుబాంబుల, హైడ్రోజెన్ బాంబుల ప్రయోగందాకా వచ్చింది.

కాని యంత్రనాగరికత శాలూకు ప్రగతికర్తలు రెండో ప్రపంచయుద్ధం ఆఖరుకు సంఘటితపరచబడ్డాయి. ఆసియాలో జాతీయ స్వాతంత్ర్య సమరాలు సామ్యవాద లక్షణాలను ధరించాయి. అల్పసంఖ్యాకులైన యంత్రాల సొంతదార్లకు విరుద్ధంగా మిగిలిన వర్గాలు సంఘటితమయినాయి. అనేక దేశాలు విప్లవ సంఘర్షణ అవసరం లేకుండానే సోషలిస్టు వ్యవస్థ కోసం కృషి ప్రారంభించాయి. ఇటువంటి దేశాలలో మనదికూడా ఒకటి.

మనం స్వేచ్ఛా, స్వాతంత్ర్యం, ఆత్మరక్షణ, ప్రజల జీవనప్రమాణాలలో అభివృద్ధి, శాంతి వగైరా అంశాలను గురించి మాట్లాడేటప్పుడు వీటికి యంత్రాలన్న సంగతిగుర్తుంచుకోవాలి.

కాని కొంచెం ఆలోచిస్తే ఇది ఎంతనిజమో తెలిసిపోతుంది. "స్వేచ్ఛ" తీసుకుందాం మనం స్వేచ్ఛకోసం పోరాడినప్పుడు 17 వ శతాబ్దపు స్వేచ్ఛకోసం పోరాడనూలేదు, అటువంటి స్వేచ్ఛను మనంకోరనూ లేదు. మనను దాస్యంలో వుంచిన సామ్రాజ్యవాదులు కూడా మనకు యంత్ర నాగరికత పూర్తిగా దక్కకూడా చేశారు మనకు తాము ఉపకారం చేసినట్టు చెప్పుకోదలచినప్పుడు "మేము మీకు రైళ్లూ, తంతి తపాలా సౌకర్యాలూ కలిగించాం" అని చెప్పుకున్నారు!

స్వాతంత్ర్యం ద్వారా మనకు ఉజ్వలమైన భవిష్యత్తు వున్నదని మనం కలలుకన్నాం. అటువంటి భవిష్యత్తు చాలా వరకు యంత్రాలపైనా, అవి వేగవంతంగా సాగించిన సరుకుల ఉత్పత్తిపైనా ఆధారపడి ఉన్నది – ఎక్కువ ఎగుమతి వ్యాపారం, ఎక్కువ వాడకపు వస్తువులూ, ఎక్కువ రైలు మార్గాలూ, ఎక్కువ పుస్తకాలూ, ఎక్కువ ఆస్పత్రులూ, ఎక్కువ పనీ, ఎక్కువ జీతాలూ మొదలైనవన్నీ యంత్రాల ద్వారానే సాధ్యమవాలి. కొత్త ఉక్కు కర్మాగారాలూ, కొత్త ప్రాజెక్టులూ, కొత్త విద్యుచ్ఛక్తి కేంద్రాలూ మొదలైనవి ఈనాడు సామాన్య ప్రజలకుకూడా ఆనందం కలిగించదగినవి. యంత్రాల అభివృద్ధికోసం ప్రతి ఒక్కరూ కలతరించవచ్చు. విప్లవం జరిగిన ఈ నలభై ఏళ్ళ కాలంలో రష్యా అమెరికాతో పోటీ చేసే స్థితిలో వున్నదంటే దానికి కారణం యంత్ర నాగరికతే.

యంత్ర నాగరికతను తమ స్వార్థానికే వుంచుకోవటానికి ప్రయత్నించిన వర్గాలు మానవమారణానికి సంబంధించిన అత్యద్భుతమైన యంత్రాలు తయారు చేశాయి. టాంకులూ, బాంబు విమానాలూ, మరఫిరంగులూ ఉత్పత్తి అయాయి. వాటితోబాటే ఆత్మరక్షణకు ఫైటర్ విమానాలూ, రాడార్ మొదలైనవి వచ్చాయి.

కాని యంత్ర నాగరికతకు యుద్ధం అపసవ్యమైనది. భయంకరమైన యుద్ధాలన్నీ యంత్ర యుగంలో జరగటం చూసినవారికి ఈ మాట విడ్డూరంగా కనిపించవచ్చు – కాని నిజం. ప్రకృతి ఇచ్చిన సంపదను ఏరుకోవటం తప్ప సంపదను సృష్టించటం చేతగాని రాతి యుగంలో మానవ సమూహాలు "భూమి" కోసం యుద్ధాలు చేసుకున్నారు. సంచార జీవితం గడిపే ఆర్యుల దండులు మొహంజదారో, హరప్ప నగరాలమీద పడి ధ్వంసం చేసేశాయి. పురాణాలలో కనిపించే జేవదానవ యుద్ధాలు ఇలాటివే.

నాగరికత క్రమంగా పెరిగినప్పటికీ సంపదను సృష్టించే సాధన సామగ్రి తగినంత లేక "విశ్వర్యం" కోసం, "భూమి" కోసం అనేక యుద్ధాలు తటస్థించాయి. "అయిదూళ్లు" చాలన్న పాండవులు, వాటికోసం యుద్ధం చేయవలసి వచ్చింది. ఆ యుద్ధంలో 18 అక్షౌహిణీల సేన బాతమయింది. ఆ తరవాత నడచిన నాగరికతలలోకూడా రాజులు ఇరుగుపొరుగు రాజులతో హామేహా యుద్ధాలుచేసి ఆయా దేశాలను దోస్తూ వుండటం ఒక విద్యుక్త ధర్మంగా నిర్వచించబడింది!

సంపదను అపరిమితంగా సృష్టించి, ప్రపంచమానవులు శాంతియుతజీవనం సాగించటానికి మొట్టమొదటిసారిగా అవకాశం ఏర్పడింది యంత్రయుగంలోనే. కాని ఈ నాగరికతయొక్క లాభాన్ని ఒకవర్గానికే దక్కనివ్వాలని ప్రయత్నించినవాళ్ళు సామ్రాజ్యాలు స్థాపించసాగారు. వారిలోవారికి పోటీ వచ్చింది. జర్మనీ తనకు "నివసనీడ" లేదని ఆక్రోశించి ప్రపంచయుద్ధానికి పూనుకున్నది. అది మొదటి ప్రపంచ యుద్ధం. "నివసనీడ"కోసమే జపాన్ పైపైనపెరుగుతుపడింది.

ఈ ప్రపంచ యుద్ధాలు తెచ్చిపెట్టినవారు యంత్ర నాగరికతపై అత్యాచారం చేశారనటానికి ఎట్టి సందేహమూలేదు. బ్రిటిష్ సామ్రాజ్యవాదులు తమ సరుకులను ఇతర దేశాలకు ఎగుమతిచేసి ముడిసరుకులను బలాత్కారంగా ఎత్తుకుపోతున్న సమయంలో బ్రిటిష్ కార్మికులు దారిద్ర్యం అనుభవించారు. ప్రపంచ యుద్ధాలు తెచ్చిపెట్టే తాపత్రయం ప్రభుత్వాలు తమ ప్రజలకు పనికూడా మాపించలేక పోయాయి....ఈనాడు అమెరికాలో నిరుద్యోగు లున్నారు. కడుపునిండా తిండిలేని వారున్నారు "యంత్రనాగరికతకు మా దేశమే గీటురాయి" అని అమెరికా ఎలా అనగలదు. ఈ అమెరికా మూడో ప్రపంచయుద్ధం తెచ్చిపెట్టకుండా చూడటానికి అనేకదేశాల నాయకులు పన్నాలు పట్టుకుని లాగవలసి వస్తున్నది ఇదంతా యంత్రనాగరికతా స్వభావమే వనుకోవటం చాలా భేదు యంత్రనాగరికతకు స్వాభావికమైనదా ప్రపంచ శాంతి అందుచేత "యుద్ధం అనివార్యం కాదు. శాంతియుతంగా పరిష్కరించవచ్చు అంతర్జాతీయ సమస్యలు లేవు. వేరువేరు సాంఘికవ్యవస్థలుగల దేశాలు సహజీవనంచెయ్యటంసాధ్యం" అన్న సత్యాలు ఈ యంత్రనాగరికత లోనే సాధ్యమైనాయి. ప్రపంచాన్ని ఏకంచేసింది, సంకుచితపరిచిందీకూడా యంత్రనాగరికతే.

సినిమా

సతీ నాగకన్య

ముంబాయి ఫిలిమ్స్ వారి "సతీ నాగకన్య" అనే పౌరాణిక హిందీ చిత్రానికి రామాయణ కథనుంచి కథావస్తువును తీసుకొని చిత్రించుచున్నారు. దర్శకత్వం బాబుభాయి స్థిరి. నిర్మాత సుభాష్ దేశాయ్. నిరూపరాయ్ నాయికగా దీనిలో నటించుచున్నది.

బాలసన్యాసమ్మ

జోయా ఫిలిమ్స్ వారి బాలసన్యాసమ్మ దాదాపు షూటింగ్ పూర్తి అయినదని తెలియుచున్నది. ఆగస్టు చివరిలో విడుదల చేయాలని డిస్ట్రిబ్యూటర్లయిన పూర్ణాబాగు ఏర్పాట్లు చేస్తున్నారు. జి. వరలక్ష్మి, కృష్ణకుమారి, చలం మొదలైనవారు ఇందులో నటించారు.

సోవియట్‌లో మరొక భారతీయ చలనచిత్ర ప్రదర్శనోత్సవం

త్వరలో భారత చలనచిత్రోత్సవం సోవియట్ యూనియన్ అంతటా జరపడానికి ఇదివరలో మరలా ఏర్పాటు చేయటానికి నిశ్చయించారట.

ప్రభుత్వం ఏర్పాటుచేసిన పోటీలకు చిత్రాలు

ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్న పోటీలలో మొత్తం 51 చిత్రాలు పాల్గొంటున్నాయి.

55 మిల్లీమీటర్ల చిత్రం